# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు 8




ప్రగతినగర్‌లో వినూత్న రీతిలో "కోతి బొమ్మలకు" వినతిపత్రం అందజేత..

స్వచ్ఛ సర్వేక్షణ అవార్డ్ పొందిన కార్పొరేషన్ ఇప్పుడు అపరిశుభ్రంగా తయారైందని..!అందుకు కారణం అర్హత లేని అధికారిని కమిషనర్‌గా నియమించడమేనని, ఈ విషయంలో ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందించాలని నిజాంపేట్ జేఏసి సభ్యులు నిరసన దర్నా చేపట్టారు..ప్రస్తుత కమిషనర్‌ను వెంటనే బదిలీ చేసి, ఐఏఎస్, లేదా గ్రూప్ - 1 స్థాయి అధికారిని నియమించాలని, డిమాండ్ చేశారు.. లేకపోతే కలెక్టర్ - సిడిఎంఏ కార్యాలయాలు ముట్టడించి భారీగా ఆందోళనలు చేపడతామని నిజాంపేట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.. వినూత్న రీతిలో మూడు కోతులకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు..

**దుండిగల్, పెన్ పవర్, నవంబర్ 15:**

# అసమర్థ కమిషనర్‌ను... బదిలీ చేయండి

## అర్హత కలిగిన ఐఏఎస్ లేదా గ్రూప్-1 అధికారిని నియమించాలని డిమాండ్..

- నిజాంపేట్ కార్పొరేషన్‌లో అర్హతలేని అధికారులనే వరుసగా నియమించి.. పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని, ఆర్థిక వనరులు మళ్ళింపు..
- నిజాంపేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం..
- ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ పరిపాలన వ్యవహారంలో విఫలం అంటూ ఆరోపణ..
- జాయింట్ యాక్షన్ కమిటీ ధర్నా నిర్వహించి కోతులకు వినతిపత్రం..


ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నిరసన దర్నా..

-2లో

# అంబర్ పేట్ లో బతుకమ్మకుంటను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్




**హైదరాబాద్ పెన్ పవర్:**శనివారం ( నవంబర్ 15 ) అంబర్ పేట్ లోని బతుకమ్మ కుంటను సందర్శించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ సందర్భంగా స్థానికులతో కలసి వాకింగ్ చేసిన రంగనాథ్.. బతుకమ్మ కుంట అభివృద్ధిపై వాకర్లను అడిగి తెలుసుకున్నారు. వాకింగ్‌కు ఎంత మంది వస్తున్నారు, వారికి ఎలా ఉపయోగపడుతోందని వంటి విషయాలు

-2 లో

# తెలంగాణలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

- తనిఖీల్లో రూ. 2.51 లక్షలు లెక్కలు చూపని నగదు స్వాధీనం
- 29 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లో ఉంచుకున్న అధికారులు
- పలు కార్యాలయాల్లో పనిచేయని సీసీటీవీ కెమెరాలు

-3 లో



# అసమర్థ కమిషనర్‌ను.. బదిలీ చేయండి..



మూడు కోతులకు వినతిపత్రాలు..




ప్ల కార్డులతో నిజాంపేట్ జేఏసి కమిటీ సభ్యుల ఆందోళన..



## గ్రేడ్-3 అధికారి.. కార్పొరేషన్ కమిషనర్ ఎలా..?

చిన్న మున్సిపాలిటీలలో పనిచేయాల్సిన గ్రేడ్-3 స్థాయి అధికారిని కార్పొరేషన్‌కు కమిషనర్‌గా ఎలా నియమించారని..? ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలన్నారు..తక్షణ చర్యలు తీసుకోకపోతే భారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు..కమిషనర్‌ను వెంటనే బదిలీ చేసి, అదే స్థానంలో అర్హత కలిగిన ఐఏఎస్, గ్రూప్%-%1 అధికారిని నియమించాలని కోరారు. లేకపోతే కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ ఆఫీస్ ముందు బైటాయించి కార్పొరేషన్ ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి, రామచంద్ర నాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, భీమరాజు, ఆంజనేయులు, చందు, అరుణ్ రావు, సాయి కృష్ణారెడ్డి, మాధవరావు, వీహెచ్‌పి నేత వెంకటేష్, నరేష్ గుప్తా, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, ఇతర కాలనీల ప్రజలు పాల్గొన్నారు..

## అర్హత లేని అధికారిని..! కమిషనర్‌గా నియమించారు..?

నిజాంపేట్ కార్పొరేషన్‌లో నిర్లక్ష్యానికి కారణమైన పలు అంశాలను, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు విమర్శించారు.. ఇందులో రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కూడా ఉందని ఆరోపించారు.. 2022 తర్వాత అనర్హులనే ఎంచుకుని కమిషనర్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ డాక్టర్‌ను కూడా కమిషనర్‌గా నియమించిన ఘనత గత పాలకులదే అంటూ ఆరోపించారు.. అందుకే కార్పొరేషన్ ఆర్థిక వ్యవస్థ దారుణ పరిస్థితికి చేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా ఐఏఎస్ లేదా గ్రూప్ - 1 అధికారిని ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు..

- మొదటి పేజి తరువాయి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, అవినీతి%-%అక్రమాలు పెరిగిపోయాయని నిజాంపేట్ జేఏసి సభ్యులు తీవ్రంగా ఆరోపించారు.. నిజాంపేట్ ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని వెంటనే బదిలీ చేసి, ఆ స్థానంలో ఐఏఎస్ లేదా గ్రూప్%-%1 స్థాయి అధికారిని నియమించాలని నిజాంపేట్ జెయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. పరిపాలనా వైఫల్యం%-%అవినీతి అక్రమాలపై కమిటీ సభ్యులు తీవ్రంగా విమర్శించారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్, డంపింగ్ యార్డ్ నిర్వహణ, సివిల్ వర్క్స్ వంటి కీలక విభాగాలలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల ఫిర్యాదులపై స్పందించకుండా, సమస్యలను పట్టించుకోవడం లేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రస్తుత కమిషనర్ అధికార దుర్వినియోగం, కాంట్రాక్టుల కేటాయింపులో పక్షపాత ధోరణి, తనకు అనుకూలమైన ఉద్యోగులను బదిలీపై రప్పించుకుని, కీలక పోస్టులు ఇస్తున్నట్టు జేఏసి సభ్యులు ఆరోపించారు.. దీని వల్ల కార్పొరేషన్‌లో వర్గ విభజన పెరిగిపోయిందని పేర్కొన్నారు. దీంతో పరిపాలనలో పారదర్శకత కోల్పోయిందని అన్నారు..

## కార్పొరేషన్ పరువు మంట కలిసింది..

రెండు సార్లు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు గెలుచుకున్న నిజాంపేట్ కార్పొరేషన్ గ్రాఫ్ ప్రస్తుతం పరిశుభ్రతలో అట్టడుగుకు పడిపోయిందని.. ఎక్కడ చూసినా చెత్త, కాలువలు మూసుకుపోవడం, రోడ్లు దెబ్బతినడం.. ఇవన్నీ కమిషనర్ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని కమిటీ తీవ్రంగా విమర్శించింది.. అంతేకాక, కార్పొరేషన్‌లో కౌన్సిల్ లేకపోయే సరికి, కమిషనర్ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో, అన్నీతానై అవినీతి మరింత పెరిగిందని పేర్కొన్నారు..

# అంబర్ పేట్ లో బతుకమ్మకుంటను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

- మొదటి పేజి తరువాయి

స్థానికులను అడిగి తెలుసుకున్నారు రంగనాథ్. బతుకమ్మకుంట ఇప్పుడు స్థానికులకు విహార కేంద్రంగా మారిందని.. కుంట అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల రూపురేఖలు మారిపోయాయని కమీషనర్ కి తెలిపారు స్థానికులు.వాకింగ్ కారణంగా ఆరోగ్యాలు కాపాడుకుంటున్నామని.. ఒకప్పుడు దుర్గంధం, వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతం ఇప్పుడు శుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తోందని అభిప్రాయపడ్డారు స్థానికులు.చెరువు చుట్టూ నాటిన మొక్కలు పెద్దవైతే మరింత హరిత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు కమిషనర్. చెరువును శుభ్రంగా కాపాడేందుకు ప్రజలు హైడ్రాతో కలిసి పనిచేయాలని అన్నారు కమిషనర్.ఈ సందర్భంగా కమిషనర్‌తో ఫోటోలు దిగారు స్థానికులు. తమకు ప్లే ఏరియా పెట్టించినందుకు థాంక్యూ సార్ అంటూ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు చిన్నారులు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం

**జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్ పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**

జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం, గుండాయిజం మొదలుపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడిని ఖండించారు. తాము పదేండ్లు అధికారంలో ఉన్నామని, ఎన్నో ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందినా ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వలే ప్రతిపక్షాలపై దాడులు చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవ్వరూ దిగులు చెందొద్దని, కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ఆపదొస్తే అన్ని వేళల్లో అండగా ఉంటాని తెలిపారు. తమ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తమకు గతంలో 80 వేలు ఓట్లు వస్తే ఈ ఉప ఎన్నికలో 75 వేల ఓట్లు వచ్చాయని, ఇన్ని కుట్రలు, రిగ్గింగ్ చేసినా మా ఓట్లు కేవలం 5 వేలు మాత్రమే తగ్గాయన్నారు. కచ్చితంగా భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేసి తీరుతామని స్పష్టం చేశారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రెవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ చేసిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గతంలో మేము అనేక ఉప ఎన్నికలు గెలిచాము, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. అందుకని ఆ పార్టీ గుర్తును గాడిద మీద వేసి ఊరేగించామా అని ప్రశ్నించారు. ఒక్క ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత ఎగిరి పడడం అవసరం లేదని చురకలంటించారు. ఎవరిది అహంకారమో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. జూబ్లీహిల్స్ నేతలు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించానున్నామని చెప్పారు. కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రాజ్యాంగబద్ధంగా గెలిచినట్లు నటించిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు అని రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి చాలా సర్వేల్లో రేవంత్ రెడ్డి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం కంటే నవీన్ యాదవ్‌కు ప్రాబల్యం ఎక్కువ అని తేలింది. మళ్లా నేను(రేవంత్ రెడ్డి) గెలిచినట్లు ప్రజలను మభ్య పెడుతున్నారు. ఒక వేళ నిజంగా ఆయన నేతృత్వంలో పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు ఎందుకు టికెట్ ఇవ్వలేదు. ఎంఐఎం నుంచి ఓడిపోయినా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. అంటే మీ పార్టీ గెలుస్తదన్న నమ్మకం నీకే లేదు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీజేపీ గణేశ్‌ను పట్టుకొచ్చిటికెట్ ఇచ్చారు. గద్దర్‌ను వాడుకుని ఆయన బిడ్డకు ఉప ఎన్నికలో టికెట్ ఇవ్వలేదు. గద్దర్ మీద గౌరవం ఉంటే, ప్రజాపాలనపై విశ్వాసం ఉంటే గద్దర్ బిడ్డ వెన్నెలకు టికెట్ ఇవ్వాలి. కానీ ఉప ఎన్నికలో గణేశ్‌కు టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లో కూడా అజారుద్దీన్‌కు టికెట్ ఇవ్వకుండా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. సొంత పార్టీలో ఉన్న వారిని ఖతం చేస్తూ బీజేపీ, ఎంఐఎం వారితో కొమ్ముకాస్తున్నారు రేవంత్ రెడ్డి. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలిచాడు.. రేవంత్ రెడ్డి గెలవలేదు.. నా పథకాలు అమలు చేయకపోయినా గెలిచానని రేవంత్ రెడ్డి అనుకుంటే పొరపాటు అని దాసోజు శ్రవణ్ సూచించారు. పదేండ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. గెలుపోటములు అనేది ప్రజాస్వామ్యంలో నిరంతరం జరిగే ప్రక్రియ. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద రేవంత్ రెడ్డి దాడి చేశాడు. మీడయా వారిని కూడా బెదిరింపులకు గురి చేశాడు. కొడంగల్‌లో ఓడిపోయావు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎన్ని కార్పొరేటర్లు గెలిచావు. గెలిచిన పరమేశ్వర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి స్వయం ప్రకాశిత లీడర్లు.. పవర్ ఫుల్ లీడర్లు.. కాబట్టి గెలిచారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో 44 సీట్లు ఉంటే ఒక్కటంటే ఒక్కటి గెలవలేదు. డిపాజిట్లు కూడా రాలేదు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అసదుద్దీన్ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై బీజేపీ ఓట్లన్నీ బదిలీ చేసి, బోగస్ ఓట్లతో గెలిచిండు రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

## తెలంగాణలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీ మేరకు రాష్ట్రం లోని అర్హులైన న్యాయవాదుల%శీ%దరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని హై కోర్ట్ సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఆన్ లైన్ ద్వారా వినతి పత్రం పంపించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని వివిధ కోర్టుల్లో 40 వేల మంది న్యాయవాదులు తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. అందులో 10 వేల మంది పేద లాయర్లు ఇళ్లు లేక.అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజేంద్ర నగర్ లో నూతనంగా చేపడుతున్న హైకోర్టు సమీపంలో ప్రభుత్వం 30 ఎకరాల స్థలం కేటాయించి అపార్టుమెంట్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా తెలంగాణ అడ్వకెట్ వెల్ఫేర్ ఫండ్ ను అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో న్యాయవాదులు గంగా వత్ నవీన్.ఇరుకు మహేందర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండార్ పై లైంగిక దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:**హబీబ్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్జెండర్పై దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆన్లైన్ డేటింగ్ యాప్ ద్వారా పిలిపించుకొని, నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి దాడికి పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నిందితులు రియాన్, అఫ్ఫాన్ ఏ జాఫర్, అహ్మద్ లు బాధితుడిని నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి అసభ్య ప్రవర్తనతో పాటు ?30,000 ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో ముగ్గురు వ్యక్తులు ట్రాన్స్జెండర్పై దాడి చేయగా, బాధితుడికి గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ట్రాన్స్జెండర్ చేసిన ఫిర్యాదు మేరకు హబీబ్నగర్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారు. దర్యాప్తు లో భాగంగా ఒకరిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

# బీహార్ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం

**బీహార్‌లో ఇండియా కూటమి ఓటమిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**
యావత్ దేశం ఆసక్తికనబరిచిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ప్రతిపక్ష మహాఘుర్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో సాధించిన సీట్లలో సంగం కూడా దక్కించుకోలేక చితికిలపడింది. కేవలం 34 స్థానాలతో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో బీహార్‌లో ఇండియా కూటమి ఓటమిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీహార్ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం అని పేర్కొన్నారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం కోసం తీవ్రంగా కృషి చేసిన ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా అభినందనలు తెలిపారు. 'ఎన్నికల ఫలితాలు సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారు. సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మకంగా ప్రణాళిక వేయగల సామర్థ్యం కలిగిన నాయకులు ఉన్నారు. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం లాంటివి. దీంతో ఎంతో నేర్చుకోవాలి' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘంపై కూడా స్టాలిన్ విమర్శలు చేశారు. ఈ ఫలితంలో ఈసీపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని వ్యాఖ్యానించారు. ఈసీ ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు.

# స్కాలర్షిప్ లు ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు




**హైదరాబాద్ పెన్ పవర్:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్–సికింద్రాబాద్ జిల్లా, మారేడుపల్లి శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని విదార్థులతో భారీ నిరసనలు జరిపారు. ఈ సందర్భంగా ఎబివిపి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క బాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదని , స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్డి హైదరాబాద్ మహానగర కన్వీనర్ పాండురంగ్,మారేడుపల్లి టౌన్ సెక్రటరీ కృష్ణ, వెంకట్, రామ్,శ్రీరామ్, రిషి, వినోద్, పవన్, తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# సీఐఐ లో సదస్సులో 613 ఒప్పందాల ద్వారా రూ.13.25లక్షల కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖలో జరుగుతున్న సీఐఐ లో సదస్సులో 613 ఒప్పందాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 13. 25లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సదస్సులో భాగంగా రెండోరోజు శనివారం చంద్రబాబు మాట్లాడారు.వైసీపీ హయాంలో రాష్ట్రానికి చీకటిపాలన అందించారని విమర్శించారు. గత ప్రభుత్వ విధానాలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో కూటమి పనిచేస్తుందని , దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు. సదస్సులో పెట్టుబడుల ద్వారా 16 లక్షల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో 5,587 మంది పాల్గొన్నారని, వీరిలో 640 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, 1,130 మంది దేశీయ ప్రతినిధులు పాల్గొన్నారని వివరించారు.మూడు రోజుల్లో కలిపి రూ. 16లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామని అన్నారు. గడిచిన 17 నెలల్లోనే రూ. 20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామని వెల్లడించారు. సీఐఐ సదస్సులో అత్యధికంగా పర్యాటకంలో 122 ఒప్పందాలు జరిగాయని తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచి, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాల వల్ల 25 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చరిత్ర తిరగరాసేలా విశాఖ సీఐఐ సదస్సు సూపర్ హిట్ అయ్యిందని అన్నారు.

# అశోక హెూటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. హైదరాబాద్ లకిడికపుల్ లోని అశోక హెూటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, దేశీయ మద్యంతో పాటు ఖరీదైన వైన్ పోసి హెూటల్ సిబ్బంది తో కలిసి ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా హెూటల్ సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీపడి కేక్ మిక్స్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హెూటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. ప్రత్యేకమైన మసాలాలు లవంగాలు ఇలాచీ పొడర్ను అందులో వేసి ఆల్కహాల్ తో కలిపి మిశ్రమాన్ని తయారు చేస్తామని తెలిపారు. నెలరోజులపాటు వేడిగా ఉండే ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని ఉంచి కేకులు తయారు చేసి క్రిస్మస్ , న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని... హెూటల్లో ఉన్న సిబ్బంది మరియు యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

# పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవేపై రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**
పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. మెహది పట్నం నుండి శంషాబాద్ వైపు వెళ్తున్న రహదారిలో డివైడర్ ను ఢీకొని కారు బోల్తా కొట్టింది... కారులో ముగ్గురు మహిళలతో పాటు ఓ చిన్నారి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయిద

# ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద రెట్టింపు ఛార్జీల నిబంధనను సడలించింది

## ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుంది

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫాస్టాగ్ లేకుండా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద విధిస్తున్న రెట్టింపు ఛార్జీల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి అమల్లోకి వచ్చింది.జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఫాస్టాగ్ తప్పనిసరిగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఫాస్టాగ్ లేనివారు టోల్ రుసుముకు రెండింతలు చెస్తున్నారు. నగదు రూపంలో అయినా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తిస్తోంది. నేషనల్ హైవేలపై టోల్ ఫీజుగా రూ. 100 చెల్లించాల్సి ఉంటే.. రూ. 200 వరకూ వసూలు చేసే వారు. అయితే, ఆ నిబంధనలను కేంద్రం తాజాగా సడలించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఫాస్టాగ్‌లేని వాహనదారులు యూపీఐ ద్వారా టోల్ ఛార్జీ చెల్లిస్తే 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. రూ. 100కు 25 శాతం అదనంగా అంటే రూ. 125 చెల్లించి వెళ్లొచ్చు. నగదు రూపంలో చెల్లిస్తే మాత్రం రెట్టింపు ఛార్జీ కట్టాల్సిందే. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## అనుమానస్పద లింకులు మెసేజ్ లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి

వెంటనే ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**డబ్బు పంపాలన్న మెసేజ్ లు ఎవరూ నమ్మవద్దు అని సిపి కమిషనర్ సజ్జనార్ తెలిపారు. అనుమానస్పద లింకులు మెసేజ్ లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా సృష్టించారని సజ్జనార్ తెలియజేశారు. ఆపదలో ఉన్నానని.. డబ్బు పంపాలని మెసేజ్ లు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ. 20 వేలు పంపి మోసపోయారని అన్నారు. సైబర్ మోసాలపై 1930 లేదా https://cybercrime.gov.in/ లో ఫిర్యాదు చేయాలని సిపి సజ్జనార్ సూచించారు.

## నాలుగో అంతస్తు పై నుంచి పడి మేస్త్రి మృతి

### మరో మేస్త్రికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న భవనం 4వ అంతస్తు నుంచి గోవ కర్రలు విరగడంతో ఇద్దరు మేస్త్రీలు కిందపడి గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంద్ర కుమార్(33) మృతిచెందగా జమ్మన సోమాని(విక్కీ) (22) ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాలిన మృతదేహం లభ్యం

## పారిశుధ్య కార్మికుడిగా గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి,కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలోని చెట్ల పొదల్లో కాలిన స్థితిలో వ్యక్తి మృతదేహం లభించింది. మృతుడు పారిశుధ్య కార్మికుడు అంజయ్య(50)గా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి అనారోగ్య సమస్యలు(ఫిట్స్ )ఉండటం వల్ల,చెత్త కాలపెట్టే సమయంలో ప్రమాదవశాత్తు మంటల్లో పడి ఉంటాడని అనుమానిస్తున్నారు.

# కెసిఆర్ కళ్లకు గంతలు కట్టి బిఆర్ఎస్ ను అధోగతిపాలు చేస్తున్నారు: కవిత



**హైదరాబాద్ పెన్ పవర్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం చూశాక బిఆర్ఎస్ ప్రతిపక్షంగా సరైన పాత్ర పోషించటం లేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఎక్కడ చూసిన కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అయిన సరే కాంగ్రెస్ ఎందుకు గెలిచిందని ప్రశ్నించారు. అనుకున్న స్థాయిలో ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పనిచేయకపోవడంతో జాగృతి సంస్థ ప్రశ్నించే శక్తిగా ప్రజల వజ్రాయుధంగా మారుతుందన్నారు. మెదక్ జిల్లాలో జాగృతి జనంబాటలో భాగంగా కవిత మాట్లాడారు. సోషల్ మీడియాలోనే వాళ్ల యుద్ధం చేస్తున్నారు కానీ ప్రజల్లోకి రావటం లేదన్నారు. కృష్ణార్జునులు అనుకునే వాళ్లు ఒకరి జబ్బలు ఒకరు చరుచుకుంటున్నారని, కానీ పెద్ద ఎత్తున ప్రజల కోసం వారి సమస్యల కోసం పనిచేయటం లేదని చురకలంటించారు. అవినీతి తెలియకూడదని.. సిసి కెమెరాలను ఆఫ్ చేసిన సిబ్బంది జూబ్లీహిల్స్ లో విత్ డ్రా చేసుకోవాలని కొంతమంది తన దగ్గరి వచ్చారని, తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని అడిగారని, తాను బిఆర్ఎస్ లో లేనని చెప్పానన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మరణించినా కూడా పార్టీ కోసం టెలికాన్ఫరెన్స్ మాట్లాడుతూ పనిచేశారని ఆయన భజనపరులు మోశారని, ఇప్పుడు జూబ్లీహిల్స్ లో ఓడిపోవటంతో హరీష్ రావు ఉంటే ఫలితం వేరేలా ఉండేదని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు లేకపోతే మాజీ సిఎం కెసిఆర్ లేరని, తెలంగాణ ఉద్యమమే లేదన్నట్లుగా ప్రచారం చేస్తారని కవిత ధ్వజమెత్తారు. హరీష్ను పార్టీలో ఉండి పార్టీని మోసం చేయటం మానుకోవాలని, హరీష్ అవినీతి బయటపెట్టిన సరే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని అడిగారు. హరీష్ రావుకు ముఖ్యమంత్రికి ఏం అండర్ స్టాండింగ్ ఉందో చెప్పాలని నిలదీశారు. మెదక్ జిల్లా అంటే నెక్స్ట్ న్యూయార్క్ అనుకున్నామని, ఇక్కడ పరిస్థితి చూస్తే ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, మహానాయకులు ఉన్న చోట ఇలాగే ఉంటుందని ఇప్పుడే జ్ఞానోదయం అయ్యిందా అని అడిగారు. కెసిఆర్ కళ్లకు గంతలు కట్టి బిఆర్ఎస్ ను అధోగతి పాలు చేస్తున్నారని కవిత దుయ్యబట్టారు. ఈ అరాచకాలు కెసిఆర్ కు తెలిసి ఉంటే ఆయన ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే వారు కాదు అని, రామన్న సోషల్ మీడియాను వదిలి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ లు ఉన్నాయని, కెసిఆర్ ప్రభుత్వంలో మెదక్ కు రూ. 50 కోట్లు, మిగతా వాటికి రూ. 25 కోట్లు కేటాయించారని, ఆ నిధులు వచ్చాయో లేదో తనకు తెలియదన్నారు. కానీ రామాయం పేట మాత్రం వర్షాలకు మునిగిపోయిందని, అక్కడి ప్రజలను పలకరిస్తే కన్నీళ్లు పెట్టుకుంటున్నారని, కొత్తగా అయినా మండలాలు, రెవెన్యూ డివిజన్లకు ఆఫీస్ లేవని దుయ్యబట్టారు. కొత్తగా జిల్లా ఏర్పడి 12 ఏళ్లు అయినప్పటికీ ఎందుకు అభివృద్ధి ఫలాలు ఎందుకు దక్కడంలేదని ప్రశ్నించారు.

# అమల్టస్ గ్రీన్ స్కూల్లో బాలల దినోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:**పటాన్ చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో అమల్టస్ గ్రీన్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పాఠశాలలో వివిధ సబ్జెక్ట్ లోని వివిధ అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. రోబోటిక్, మెకానిక్, సోలార్ పవర్, ఎలక్ట్రానిక్స్ విషయాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలా చేయడం ద్వారా పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికితే విధంగా నేటి బాలలే రేపు రేపటి పౌరులు అని వారు అన్నారు. ఇప్పటి విద్యార్థులే రేపటికి కాబోయే శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులు తదితర రంగాలలో విద్యార్థులు నిలుస్తారని అన్నారు. మన భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహిస్తున్నామని, అమల్టస్ గ్రీన్ స్కూల్ స్కూల్లో గత 7 సంవత్సరాలుగా బాలల దినోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు లో పోలీసుల కార్డన్ సెర్చ్

**హైదరాబాద్ పెన్ పవర్:**

పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రేశం మున్సిపల్ రామేశ్వరం బండ, వికార్ సెక్షన్ కాలనీలో ఉదయం సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ రామేశ్వరం బండ వికర్ సెక్షన్ కాలనీలు సేఫెస్ట్ కాలనీగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను నిర్వహించామన్నారు. నేరాలను దృష్టిలో పెట్టుకొని కాలనీలో అనుమానంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మాదక ద్రవ్యాలు నియంత్రణ మరియు సైబర్ నేరాలు, రోడ్ ప్రమాదాల పై కాలనీ వాసులకు పోలీస్ శాఖ వారు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిసిన తమకు సమాచారం ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 78 వాహనాలను సీజ్ చేసినట్టు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 మంది సిఐలు,30 మంది ఎస్సైలు, 250 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం







**హైదరాబాద్ పెన్ పవర్:**కుక్క కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

**విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి:**

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.


పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

# అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:**గత 40 సంవత్సరాల నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి సి.బెళగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు నిర్మాణ%శీ% 23 అడుగుల నిర్మాణంతో చేపట్టిన పనులను 40 అడుగుల వరకు విస్తరింప చేయాలని సిపిఐ పార్టీఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించి, 23 అడుగులతో నిర్మిస్తున్న రోడ్డును, 40అడుగుల వరకు పొడిగించాలని, అదేవిధంగా రాబోవు రోజుల్లో సి.బెళగల్ మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని రోడ్డును విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఆర్ అండ్ బి కొలతల ప్రకారం 60 అడుగుల రోడ్డు నిర్మించడానికి అవకాశం ఉన్నా కూడా, నేటి అధికారులు ఆ రోడ్డును కేవలం 23 అడుగులకే పరిమితం చేయడం, ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనంతటికీ కారణం రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా బంకులను ఏర్పాటు చేసి కొందరు అక్రమార్కులు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని తక్షణమే రోడ్డుకు ఇరువైపుల ఉన్న బంకులను తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఈ విషయమై సి.బెళగల్ ఎంపీడీవో రానేమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లన్న, కార్యకర్తలు,హమాలీలు పాల్గొన్నారు.

# జ్ఞానం (తెలివి)పొందాలంటే పుస్తకాలు చదవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలకు మండల ఎంపీడీవో రాణెమ్మ శనివారంముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైబ్రేరియన్ రమణ ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానం (తెలివి)పొందాలంటే పుస్తకాలు చదవాలని, పుస్తకాల ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, ఆర్ అండ్ బి,ఏ.ఇ ఫెఖి, పంచాయతీ సెక్రెటరీ,శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఫించన్ డబ్బు మరియు రైతు ల సొమ్ము దుర్వినియోగం కేసులో సచివాలయ ఉద్యోగి అరెస్టు..

**హైదరాబాద్ పెన్ పవర్:**కడప జిల్లా పులివెందుల నియోజక వర్గం సింహాద్రిపురం కేసులోని ముద్దాయి మల్రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఇన్ అంకాలమ్మ గూడూరు విలేజ్, సింహాద్రిపురం మండలం అను అతనిని పులివెందుల టౌన్ లోని పులివెందుల టౌన్ లోని కడప రోడ్ లో గల చందమామ డాబా దగ్గర అరెస్టు చేసి అతని వద్ద నుండి పింఛన్ కు సంబంధించి 60 వేల రూపాయలు డబ్బులు రైతులు నుంచి విత్తనాలకు ఎరువులకు వసూలు చేసిన 50 వేల రూపాయలు డబ్బును మరియు అతను ఆన్లైన్ గేమ్ కోసం ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడమైనది.

## బీఆర్ఎస్‌కు సోషల్ మీడియానే ఉంది క్యాడర్ లేదు:కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:**సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ చేసుకుని గెలుస్తున్నామని సంబరపడి పోయిన బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల ఫలితాలు గట్టి షాక్ ఇచ్చాయి. ఆ పార్టీ తీరును కల్వకుంట్ల కవిత కూడా ఎద్దేవా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి సోషల్ మీడియానే ఉందని..క్యాడర్ లేదన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా నిజం తెలుసుకుని వాస్తవ ప్రపంచంలోకి రావాలని సలహా ఇచ్చారు. బీఆర్ఎస్ క్యాడర్ తమతో టచ్ లో ఉన్నారని స్పష్టం చేసారు.

బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండి క్యాడర్ ను పెంచుకోలేదని,జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారు వందల కోట్లు మాత్రం పోగేసుకున్నారన్నారు. రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ హరీష్ రావు ఫాంహౌస్ కోసమే మార్చారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు చెందిన పెద్ద రైతుల కోసం చిన్న రైతులను బలిచేస్తున్నారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో ఉండటంతోనే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని రైతులు చెబుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, నవీన్ రావు ఓ ల్యాండ్ కోసం ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. వీరంతా కేసీఆర్‌ను తప్పుదోవ పట్టించి అక్రమాలకు పాల్పడ్డారు. ర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. కోటి ఇవ్వాలి. లేదంటే భూమికి భూమి ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్, రేవంత్ రెడ్డి దోస్తులని..హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయనన్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ఫలితాల తర్వాత కవిత మరింత దూకుడుగా విమర్శలు చేస్తున్నారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం.

**హైదరాబాద్ పెన్ పవర్:**నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామికి కార్తీక శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయాన్నే స్వామివారికి పూలాభిషేకం, తీర్దాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

## "స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్ర రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము బేతంచర్ల పట్టణంలోని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రపరిచారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అదేవిధంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని లేదంటే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ అందరూ తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి వీధుల్లో వచ్చే తమ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కళాశాల విద్యార్థులు టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ ,ర్యాగింగ్,సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లు....

**హైదరాబాద్ పెన్ పవర్:**నంద్యాల జిల్లా లిజిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్లిఐపీఎస్ ఆదేశాలమేరకు పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు,సైబర్ క్రైమ్, ర్యాగింగ్ మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రగ్స్ వాడడం వలన కలిగే అనర్థాలులి ఈ అవగాహన కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ ప్రధానంగా నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతాయి. ఇది డ్రగ్స్ వల్ల తలెత్తే తక్షణ దుష్ప్రభావం. వీటిని వాడుతుండే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు చూపుతాయి. చివరకు అకాల మరణాలకు కారణమవుతాయి. ఎవరికైనా డ్రగ్స్ గురించిన సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని మీ వివరాలుగొప్పంగాఉంచుతామన్నారు.డ్రగ్స్ వల్ల శరీరానికి వాటిల్లే ప్రధానమైన అనర్థాలు .రోగనిరోధక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది..జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుంది.లివర్పై విపరీతమైన ఒత్తిడి ఏర్పడి, చివరకు అది పూర్తిగా పనిచేయని స్థితి ఏర్పడుతుంది.ఊపిరితిత్తుల పనితీరు మందగిస్తుంది..గుండె వేగంలో అవాంఛనీయమైన మార్పులు తలెత్తుతాయి..రక్తనాళాలు కుంచించుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడతాయి అని తెలియజేశారులిర్యాగింగ్లి

ర్యాగింగ్ చేయడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం లేదా చికాకు బెదిరింపులు మొదలగునవి చేయడం నేరం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధించడం జరిగిందని ర్యాగింగ్ చేయడం వలన విద్యార్థి జీవితం నాశనం కావడం మాత్రమే కాకుండా మీపై మీ తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం అడియాశాలుగానే మిగిలిపోతాయి.ఎవరైనా విద్యార్థి ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడితే విద్యాసంస్థల నుండి సస్పెండ్ చేయడంతో పాటు డిపార్ట్ చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు.సైబర్ క్రైమ్

సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తతే ముఖ్యమని తెలియజేశారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలుతప్పవు.

**హైదరాబాద్ పెన్ పవర్:**
వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు.కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు.మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం



కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్దయ్య, %ఎజూఎశీ, ఎతీశీ, ఖజూఎ%, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరకు పాల్గొన్నారు.


# కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పారిశుధ్య చర్యలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె గుర్తుచేశారు.డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి శుభ్రత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తో పాటు జెసి, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# కోటపాడులో తీవ్ర విషాదం:

## కొడుకు మరణించిన 20 రోజులకే గుండెపోటుతో తండ్రి మృతి





**హైదరాబాద్ పెన్ పవర్:**కోటపాడు గ్రామంలో తండ్రీకొడుకుల మరణంతో ఆ కుటుంబం శోకసంద్రం లో మునిగిపోయింది. గ్రామానికి చెందిన మల్లెల సుబ్బరాయుడు (వయసు 37 సంవత్సరాలు) 20 రోజుల కిందట మరణించగా, ఆ దుఃఖం నుంచి కోలుకోకముందే కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఆయన తండ్రి మల్లెల పెద్ద సుబ్బా రాయుడు (60) గుండెపోటుతో మరణించారు. మల్లెల పెద్ద సుబ్బా రాయుడు కొడుకు (మృతుడు సుబ్బా రాయుడు) మరియు ఒక కూతురు సంతానం కాగా, మరణించిన కొడుకు సుబ్బా రాయుడుకు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే తండ్రిని మరియు అబ్బనుకోల్పోయిన ఆ ముగ్గురు ఆడపిల్లల దుస్థితిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల ముఠా అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** నకిలీ సర్టిఫికెట్ లు తయారు చేస్తున్న ముఠా గుట్టును మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేసారు.
మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ మాట్లాడుతూ గచ్చిబౌలి లోని ఇందిర నగర్ లో ముగ్గురు వ్యక్తులు జిరాక్స్ కేంద్రంగా దందా నడుపుతున్నారు. పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, నకిలీ వే బిల్స్, నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్, మర్క్స్ మెమోస్, పాన్ కార్డు లను సైతం నకిలీ తయారు చేస్తున్నారు. మహమ్మద్ సజీద్, గంట రాజీవ్ లను అరెస్ట్ చేసామని అన్నారు.
నిందితులనుంచి నుండి కంప్యూటర్, సీపీయూ, మొబైల్స్, ఫేక్ మెమో లు, థెరపి సర్టిఫికెట్స్, మెడికల్ రిపోర్ట్స్, ఫేక్ హోమ్ గార్డ్ ఐడి కార్డ్స్, జాబ్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకున్నాం.. వారి వద్ద సర్టిఫికెట్స్ పొందిన 9మంది వ్యక్తులను సైతం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాం.గచ్చిబౌలి పరిధిలో భారీగా పీజీ హాస్టల్స్, ఐటీ కంపెనీ లు ఉండడం తో భారీగా డిమాండ్ వుంది.ఫేక్ సర్టిఫికెట్స్ పట్ల ప్రజలు జాగ్రత్త గా ఉండాలని అన్నారు. .

## కట్టుదిట్టమైన భద్రత మధ్య వేములవాడ ఆలయ విస్తరణ పనులు వేగవంతం...

**హైదరాబాద్ పెన్ పవర్:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఆలయ ఆవరణలోని కోటిలింగాలను తొలగించారు.రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా ఆలయ ఆవరణలోని కోటిలింగాలను తొలగించి దక్షిణంవైపు ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారు. మడేలేశ్వర, లక్ష్మీనరసింహ ఆలయం చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేశారు. అభివృద్ధి పనులు చేపట్టే ప్రాంతంలో హద్దులు ఏర్పాటు ఇనుప రేకులతో కంచేతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతం అయిన నేపథ్యంలో భక్తుల దర్శనాలను నిలిపివేసి గుడి ముందు ప్రచార రథం వద్ద ఎల్ఈడీ స్క్రీన్ పై స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు. ఇప్పటికే ఆలయ కళాభవనం, కల్యాణకట్ట, ఓపెన్ స్లాబ్ కొంత భాగం, ఎన్టీఆర్ వసతి గృహం, ప్రసాదాల తయారీ కేంద్రం, ఆలయ కార్యాలయం భవనాలను పూర్తిగా కూల్చివేసి శిథిలాలను తొలగించారు. దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో మొదటి దశ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఆలయ పార్కింగ్ ప్రాంతంలో అవసరమైన యంత్రాలు, ఇసుక సామగ్రిని సిద్ధం చేస్తున్నారు. పనులను ఆర్అండ్ బీ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. పనుల వేగవంతంలో భాగంగా ప్రధాన ఆలయంలోని క్యూలైన్లు పూర్తిగా తొలగించారు. మరోవైపు భీమేశ్వరస్వామి వారి ఆలయంలో కోడె మొక్కులతో పాటు అన్ని రరాల ఆర్జిత సేవల మొక్కులు చెల్లించుచదనేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఆటో బోల్తా....నలుగురికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. వీణవంక మండలం ఎల్బాక గ్రామం నుండి జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి పత్తి ఏరడానికి వెళుతున్న 25మంది మహిళా కూలీల ఆటో ట్రాలీ బోల్తా పడింది. దీంతో ట్రాలీ లో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్ప గాయాలవడం తో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితంతో కాంగ్రెస్ లో నయా జోష్

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఫలితంతో మంత్రి పొన్నం కు ప్రమోషన్ !పార్టీ బాధ్యతలు అప్పగిస్తారని గుసగుసలుకాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనున్న జూబ్లీహిల్స్ ఫలితంజూబ్లీహిల్స్ ఫలితం కాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనుందా... కాంగ్రెస్ గెలుపు పలు సమస్యలకు పరిష్కారం చూపనుందా.... ఉప ఎన్నికలో కర్త కర్మ క్రియగా వ్యవహరించిన వారికి ప్రమోషన్లు లభించనున్నాయా...
అంటే ఔననే సమాధానం వస్తుంది. హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రథసారథి మహేష్ గౌడ్ కు ప్రమోషన్ లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలో, ప్రభుత్వంలో సమూల
మార్పులకు నాంది కాబోతుందనే ప్రచారం జరుగుతుంది. ఒక్క ఫలితంతో సమస్యలన్నింటికి పరిష్కారం దొరకనుందా... నాడు వైఎస్సార్ ఎమ్మెస్సార్ జోడి మాదిరిగా నేడు రేవంత్ పొన్నం జోడి కుదిరేనా?.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్ లో నయా జోష్ నింపింది. పార్టీ శ్రేణులను సంబరాల్లో ముంచెత్తింది. జూబ్లీహిల్స్ ఓటర్లు చెయ్యెత్తి జై కొట్టడం బాగానే ఉన్నా కాంగ్రెస్ లో ఉప ఎన్నిక
ఫలితం పార్టీలో సమూల మార్పులకు నాంది పలకబోతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ లో సెంటర్ అట్రాక్షన్ గా నిలిచిన హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం
జరుగుతుంది. మంత్రి పదవి నుంచి తప్పించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథిగా నియమించనున్నారనే టాక్ మొదలైంది. ఉప ఎన్నికలో అన్నీతామై వ్యవహరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్
మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం సాగుతుంది.
పార్టీలో ప్రభుత్వంలో మార్పులు చేర్పులు స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఉంటాయా, వాటికంటే ముందుగానే ఉంటాయా అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ సమూల మార్పులకు పార్టీ పెద్దలు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు సమాచారం. ఉప ఎన్నిక ఫలితంతో ఫుల్ జోష్ లో ఉన్న కాంగ్రెస్, స్థానిక సంస్థల ఎన్నికలను డిసెంబర్ లోగా నిర్వహించి సత్తా చాటే పనిలో నిమగ్నమయింది. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో పార్టీ పెద్దలు నిమగ్నమయ్యారట. 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుని 2026 లో పార్టీలో ప్రభుత్వంలో సమూల మార్పులు చేస్తారనే చర్చ పార్టీ శ్రేణుల్లో మొదలయింది. ఊహాగానాలు పార్టీ శ్రేణుల గుసగుసలు ఎటువైపు దారి తీస్తాయోనని ఆసక్తికరమైన చర్చ సాగుతుంది.

# మంథని లో విద్యార్థుల వసతి గృహానికి ప్రభుత్వ కార్యాలయాలు తరలింపును వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆందోళన...

**హైదరాబాద్ పెన్ పవర్:**
మంథని సమీకృత బాలల వసతి గృహంలోకి తహశీల్దార్ కార్యాలయం తరలింపును వ్యతిరేకిస్తు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. వసతి గృహంలోకి తహశీల్దార్ కార్యాలయం తరలింపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. 70 మంది విద్యార్థులు ఉన్న మంథని సమికృత హాస్టల్ భవనం లోకి తహసిల్దార్ కార్యాలయం తరలించడం వల్ల ప్రతినిత్యం ఎంతోమంది ప్రజలు రావడం వలన విద్యార్థుల చదువుకు ఆటంకంఏర్పడుతుందన్నారు.రాబోయే రెండు, మూడు మాసాలలో పరీక్షలు ప్రారంభమవుతాయని ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.
మంథనిలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములు కబ్జా చేసి కుల సంఘాల భవనాలు కట్టుకుని ఉన్నారని, అలాంటి భవనాల లోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే హాస్టల్ భవనంలోకి ప్రభుత్వ కార్యాలయం తరలింపు నిలిపివేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# ముత్తిగూడెం హైస్కూలు ను తనిఖీ చేసిన కలెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం లో జిల్లా పరిషత్ హైస్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.స్కూల్ లో మధ్యాన్న భోజనం లో విద్యార్థులకి ఈరోజు ఇచ్చే భోజనం తనిఖీ చేశారు.విద్యార్థులకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు లేదు , కూరగాయలు కూడా ఎక్కువగా లేవు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోజు విద్యార్థులకి మెనూప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు . స్కూల్ లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన కలెక్టర్,జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థుల్ని అభినందించారు. క్రీడల్లో లాగాచదువులో కూడా సత్తా చాటాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. విద్యార్థులు రోజు స్కూల్ కి వచ్చేలా చూడాలని, స్కూల్ కి రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి పిలిపించాలనిసూచించారు.

# సాగర్ ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి చిన్నారులకు అస్వస్థత

**హైదరాబాద్ పెన్ పవర్:**
నాగార్జునసాగర్ ప్రభుత్వ దావఖానలో ఇంజక్షన్ వికటించి 17 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ప్రభుత్వ ఆస్పటల్ లో పిల్లల వార్డ్ లో రోజు మాదిరిగానే రాత్రి పిల్లలకు డాక్టర్లు ఇంజక్షన్ ఇచ్చారు. వైద్యంవికటించి ఇంజక్షన్ ఇచ్చిన 30 నిమిషాల తర్వాత పిల్లలకు విపరీతమైన జ్వరం,వాంతులు, విరోచనాలు అయ్యాయి. రాత్రి నుండి ఇప్పటివరకు పిల్లలకు వాంతులు విరోచనాలు తగ్గకపోవడంతో ఐసీయూలో ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బంది ట్రీట్మెంట్ చేయిస్తున్నారు. జ్వరం ఇంజక్షన్ బదులు వేరే ఇంజక్షన్ ఇచ్చారంటూ డ్యూటీ డాక్టర్ లతో పిల్లల తల్లిదండ్రులు ఘర్షణకు దిగారు. .